# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 30, జూన్ 2023 8 పేజీలు


## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అల్లోల



2లో...

ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి అల్లోల

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* ఈద్ ఉల్ అద్హా(బక్రీద్) పండుగ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ పట్టణంలోని ఈద్గాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లింలకు మంత్రి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ త్యాగానికి, నమ్మకానికి, భక్తి భావానికి ప్రతీకలని పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సమాజంలో ప్రజల మధ్య దయ, సామరస్యాలను పెంపొందిస్తుందని ఆయన తెలిపారు.

## ఆదివాసి గిరిజనులకు సీఎం



వివరాలు 2 లో..

# తీపి కబురు



- పోడు భూములకు పట్టాలివ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఈ నెల 30న ఆసిఫాబాద్ నుండి శ్రీకారం
- ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ఆదివాసీల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్ల నుండి పోడు పట్టాలకై నిరీక్షిస్తున్న గిరి పుత్రులకు సీఎం కేసిఆర్ తీపి కబురు అందించారు. ఈ నెల 30న కొమురం భీం ఆసిపాబాద్ జిల్లా నుండి దీనికి శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నో ఏళ్లుగా గిరి పుత్రులు సాగు చేసుకుంటున్న పోడు భూముల కోసం ఎన్నెన్నో పోరాటాలు చేశారు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైలుకు వెళ్లారు, ఇప్పటికైనా పోరాటాలకు ఫలితం లభించినందుకు సంతోషమే కానీ ఎలాంటి అంక్షలు, షరతులతో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను జారీ చేస్తుందోనని ఆదివాసులలో ఆందోళన మొదలైంది



2 లో..

## లోలెవల్ వంతెనలతో
# తప్పని తిప్పలు



పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

- యేళ్లు గడుస్తున్నా దశమారని వంతెనలు
- ఇబ్బందుల్లో ఆయా గ్రామాల ప్రజలు

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* వర్షాకాలంలో ఏటా చిన్నపాటి వర్షానికే రహదారులపై లోలెవల్ వంతెనలపై వరద నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏటా ఈ సమస్య ఎదురవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిష్కరించేవారే లేరని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారుతూ ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నా హై లెవల్ వంతెనల నిర్మాణాల ఊసెత్తడం లేదు.కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నా ఈ వర్షాకాలానికి కష్టాలు తీరేలా లేవు. అధిక వర్షాలతో వాగులూ, వంకలు పొంగి ఉధృతి పెరిగినప్పుడు తలమడుగు మండలం లోని పలు గ్రామా లకు రాక పోకలకు అగి పోతు న్నాయి.

## ప్రతి అధికారి
# అందుబాటులో ఉండాలి

2లో...

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,ప్రభాతవార్త :* శుక్రవారం నూతన కలెక్టర్ ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రతీ అధికారి అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో పర్యటనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో కేటాయించిన అన్ని శాఖల అధికారులు 9 గంటల 45 నిమిషాల వరకు కలెక్టర్ కార్యాలయం వరకు రావాలని ఆదేశించారు. ప్రతీ అధికారి తమకు కేటాయించిన గదులలో ఉండాలని విధిగా పాస్ కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత కట్టుదిట్టంగా ఉండడంతో అధికారులు ఇచ్చి సమయానికి అంత ముందుగా ఆయా స్థలాలకు చేరుకోవాలని సూచించారు. అధికారులకు భోజన వసతి కల్పించినట్లు తెలిపారు.

## గణాంకాల ఖచ్చితత్వములో మండల అధికారుల పాత్ర
# కీలకమైనది

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



2లో...

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త* గ్రామస్థాయి నుండి గణాంకాలు ఖచ్చితంగా రూపొందించడంలో మండల గణాంకాధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

# లోలెవల్ వంతెనలతో తప్పని తిప్పలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** వర్షాకాలంలో ఏటా చిన్నపాటి వర్షానికే రహదారులపై లోలెవల్ వంతెనలపై వరద నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏటా ఈ సమస్య ఎదురవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిష్కరించేవారే లేరని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారుతూ ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నా హై లెవల్ వంతెనల నిర్మాణాల ఊసెత్తడం లేదు.కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నా ఈ వర్షాకాలానికి కష్టాలు తీరేలా లేవు. అధిక వర్షాలతో వాగులూ, వంకలు పొంగి ఉధృతి పెరిగినప్పుడు తలమడుగు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు అగిపోతున్నాయి. గతంలో ఈ లోలెవల్ వంతెనపై అక్కడక్కడ లోందలు లోటకలు ఉండడం వల్ల తాత్కాలిక మరమ్మతులు చేసిన అవి కొన్ని సంవత్సరాలు కూడా ఆగలేవు. గతేడాది కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసినటువంటి పైన బ్రిడ్జి ఒక



పట్టాకు పట్టా వాగులో కలిసిపోయి కొంత మొత్తం లొందగా మారి ఆటోలకు బస్సులకు, టూవీలర్లకు వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలలో ప్రయాణికులు ప్రయాణించేటప్పుడు అయితే తలమడుగు నుంచి ఆదిలాబాద్ వరకు రోడ్డు మంచిగున్న లోలెవల్ బ్రిడ్జిల వల్ల వాహనాలు స్పీడ్‌గా వస్తూ వస్తూ ఒక్కసారిగా ఇక్కడ తలమడుగు వాగు దగ్గర దిగిందంటే ప్రయాణికులు ఎక్కడపడతారో... ఎక్కడ ఆటోలు స్లిప్ అవుతాయో అన్న భయంతో ఆటో డ్రైవర్లు ప్రయానిస్తున్నారు.. తలమడుగు మండలంలోని కొత్తూరు, దేవాపూర్, లింగి, ఆయా గ్రామాలో కూడా బ్రిడ్జిల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవంతెనలపై భారీ వంతెనలు మంజూరు చేయాలని ప్రతి ఎన్నికల్లో కోరుతున్నప్పటికీ హామీ ఇస్తున్న ప్రజాప్రజానిధులు, ఎన్నికల తర్వాత పట్టించుకోవడ లేదని, దీంతో ప్రతియేటా వర్షాకాలం కష్టాలు తప్పడం లేదని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ మార్గంలోని రోడ్డుపై లోలెవల్ వంతెనల స్థానంలో భారీ వంతెనలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

**తాత్కాలిక మరమ్మతులు చేస్తాం...**

– అరవింద్, ఆర్అండ్‌బీ ఏఈ

తలమడుగు బ్రిడ్జి మంజూరు కాలేదని, త్వరలో మా గ్రాంట్లు ఏవైనా వస్తే తాత్కాలిక మరమ్మతులు చేస్తాం. డోర్లి గ్రామం నుంచి కప్పర్‌దేవి వరకు రోడ్డు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉంది. దీంతో పాటు బస్టాండ్ రోడ్డు కూడా వేస్తాం. వర్షాలు పడకపోతే నెలలోపే పనులు ప్రారంభిస్తాం..

## ప్రతీ అధికారి అందుబాటులో ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** శుక్రవారం నూతన కలెక్టర్ ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రతీ అధికారి అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో పర్యటనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో కేటాయించిన అన్ని శాఖల అధికారులు 9 గంటల 45 నిమిషాల వరకు కలెక్టర్ కార్యాలయం వరకు రావాలని ఆదేశించారు. ప్రతీ అధికారి తమకు కేటాయించిన గదులలో ఉండాలని విధిగా పాస్ కలిగి ఉండాలని సూచించారు. ముక్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత కట్టుదిట్టంగా ఉండడంతో అధికారులు ఇచ్చి సమయానికి అంత ముందుగా ఆయా స్థలాలకు చేరుకోవాలని సూచించారు. అధికారులకు భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్డీవో రాజేశ్వర్, జిల్లాలోని అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## గణాంకాల ఖచ్చితత్వములో మండల అధికారుల పాత్ర కీలకమైనది

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** గ్రామస్థాయి నుండి గణాంకాలు ఖచ్చితంగా రూపొందించడంలో మండల గణాంకాధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రొఫెసర్ ప్రశాంత్ చంద్ర మహల నోబిస్ 130 జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ గణాంక దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లాలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2021-22 జిల్లా గణాంక దర్శిని(హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్)ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ఖచ్చితమైన గణాంకాలు రూపొందించి జిల్లా అధికారులకు అందించడంలో మండల గణాంక అధికారుల పాత్ర కీలకమైనదని అన్నారు. జిల్లా గణాంక దర్శిని పుస్తకం జిల్లా ఆర్థిక స్థితిగతులను తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ గణాంక అధికారులు, మండల ప్రణాళిక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరన్న బోనాల పండుగ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని తొలి ఏకాదశి ని పురస్కరించుకుని కురుమ కులస్థులకు కుల దైవమైన బీరప్ప దేవునికి యాట పోతులతో, ఒగ్గు డోలతో ఊరేగింపుగా మహిళలు బీరప్ప దేవునికి ఇష్టమైన నైవేద్యం వండుకుని బోనంతో ఊరేగింపుగా వెళ్ళి బీరప్ప దేవున్ని నైవేద్యం పెట్టి కొబ్బరికాయలు కొట్టి దర్శించుకున్నారు. కోరుకున్న కోరికలు నేరవేరాలని కుల దైవమైన బీరప్ప దేవుడిని వేడుకున్నారు. పాడి పంటలతో సుఖసంతోషాలతో ప్రజలందరూ ఉండాలని ఆ దేవుని కోరుకున్నామని కులస్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో నీల మొండయ్య, నీల ఎల్లయ్య, కొలుపుల సదానందం, మంత్రి రవి, నీల కుమారస్వామి, కంకల రమేష్, నీల శ్రీనివాస్, యారా రమేష్, నీల అశోక్, శ్రీకాంత్, కిరణ్, నరేష్, రాజేష్, సురేష్, కురుమ కులస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనులకు సీఎం తీపి కబురు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** ఆదివాసీల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్ల నుండి పోడు పట్టాలకై నిరీక్షిస్తున్న గిరి పుత్రులకు సీఎం కేసిఆర్ తీపి కబురు అందించారు. ఈ నెల 30న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి దీనికి శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నో ఏళ్లుగా గిరి పుత్రులు సాగు చేసుకుంటున్న పోడు భూముల కోసం ఎన్నెన్నో పోరాటాలు చేశారు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైలుకు వెళ్లారు, ఇప్పటికైనా పోరాటాలకు ఫలితం లభించినందుకు సంతోషమే కానీ ఎలాంటి అంక్షలు, షరతులతో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను జారీ చేస్తుందోనని ఆదివాసులలో ఆందోళన మొదలైంది. పట్టాలను ఏ పద్దతిలో జారీ చేస్తారో చేసే ముందు మా అనుమానాలను నివృత్తి చేస్తే బాగుంటుందని పలువురు ఆదివాసి నేతలు కోరుకుంటున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కాబట్టి ఆదివాసీలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు ఈ నిర్ణయం తీపుకున్నాడేమోనని, పూర్తిస్థాయిలో అర్హులైన ఆదివాసీలందరికి పట్టాలను పంచుతారా లేక మభ్య పెట్టి ఓట్ల రాజకీయానికి తెర తీసున్నాడా, అని పలువురు నేతలు, గిరి పుత్రులు వారి అభిప్రాయాలను, అనుమానాలను వెలుబుచ్చుతున్నారు.

## బీజేపీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త

దేశంలో బీజేపీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు బీజేపీ అనే కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి తీసుకెళ్తు అవగాహన కల్పిస్తున్నామని బీజేపీ నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీ కలాల సాయిచంద్ అన్నారు. పట్టణంలోని 25వ వార్డులోని 168, 169బూత్‌లలో గడప గడపకు బీజేపీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అందిస్తున్న సుపరిపాలను ఇంటి ఇంటికి వెళ్లి వివరిస్తున్నామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజలు ఆకర్షితులై ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, కోరుట్లలో బీజేపీ జెండా ఎగురబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతర్ల నర్సయ్య, మరిపెల్లి నవీన్, అల్లె పవన్, సర్వర్, చిరుమల్ల అరుణ్, పాతర్ల మణిదీప్ , శివ, చిట్యాల మహేష్, ముత్యాల మణి, కొండూరి వంశీ, అమ్ము, ప్రేమ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** ఈద్ ఉల్ అద్హా (బక్రీద్) పండుగ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ పట్టణంలోని ఈద్గాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లింలకు మంత్రి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ త్యాగానికి, నమ్మకానికి, భక్తి భావానికి ప్రతీకలని పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సమాజంలో ప్రజల మద్య దయ, సామరస్యాలను పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. ఈ పండుగను ముస్లిం సోదరులంతా ఉత్సాహంగా జరుపుకోవాలని అందరికీ మంచి జరగాలని తెలిపారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, మాజీ డిసిసిబి డైర్మెన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ధర్మాజి రాజేంధర్, కౌన్సిలర్లు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిఎం కార్పొరేట్‌కు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న ఐఆర్ అండ్ పిఎం కార్పొరేట్ జిఎం ఎ.కుమార్ రెడ్డికి సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా జిఎం ఎ.మనోహర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందనున్న ఐఆర్ అండ్ పిఎం కార్పొరేట్ జిఎం ఎ.కుమార్ రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ ఎ.కుమార్ రెడ్డి పర్సనల్ విభాగంల వివిధ హోదాలలో సింగరేణి సంస్థకు సేవలు అందించారని, పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఎస్ఇ పర్చేస్ చంద్ర రాజు, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, పర్యావరణ అధికారి సురేష్‌బాబు తదితరులున్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్‌పై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలి

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఉత్తర్ ప్రదేశ్‌లో భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై గుర్తు తెలియనజ దుండగులు తుపాకీ తూటాల దాడిని గుర్తువారం అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్ఐ ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని తీవ్రంగా శిక్షించాలని, చంద్రశేఖర్ ఆజాద్‌కి వెంటనే భద్రత కల్పించాలని, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ వారసులు ఆయన ఆశయ సాధకులు మనువాద కుట్రలకు కుతంత్రాలకు భయపడే వారు కాదన్నారు. అంబేద్కర్ వారసులను చెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే దాడికి ప్రతిదాడి తప్పకుండా చేయడం జరుగుతుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్‌తోపాటు అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దర్శనం శ్రావణ్, ఉపాధ్యక్షుఉలు బొడ్డు నరేష్, మండల ఉప సర్పంచ్‌ల ఉపాధ్యక్షుడు ముత్యం, నాయకులు సుచిత్ కళ్యాణ్, దిలీప్, నాగపూర్ ఉప సర్పంచ్ శంకర్, ప్రభాస్, కొండ రమేష్, కార్తీక్, సాయి చరణ్, అక్షయ్, సాయన్న, తర్ర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతన్న మృతి

- ఎడ్లబండిని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఘటన
- మృతుడు కుభీర్ మండలం సొనారి వాసి
- అమెరికాలోనున్న కుమారుని కోసం రెండు రోజుల పాటు అంత్యక్రియలు వాయిదా

**కుభీర్, ప్రభాతవార్త :**



కుభీర్ మండలం సొనారి గ్రామానికి చెందిన రైతు దొడ్డికింది వెంగళరావు(40) అనే రైతు రోడ్డు ప్రమాదంలో గురువారం మృత్యువాతపడ్డాడు. బుధవారం రాత్రి వెంగళ్‌రావు ద్విచక్ర వానంపై తమ సమీప వ్యక్తిని మాలేగాం గ్రామంలో దింపివేసి స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా ప్రమాదం బారిన పడ్డారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వెంగళ్‌రావు భారీ వర్షం కారణంగా మార్గం సక్రమంగా కనిపించకపోవడంతో అంతర్ని గ్రామ సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఎడ్లబండిని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడిని గుర్తించిన గ్రామస్థులు హుటాహుటిన భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహిం చిన అనంతరం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతునికి భార్యతోపాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే అమెరికాలోనున్న కుమారుడు నితిన్ వచ్చేంత వరకు అంత్యక్రియలు నిర్వహించ కూడదని కుటుంబీకులు నిర్ణయించారు. మృత దేహాన్ని భైంసా ఏరియా ఆసుపత్రిలోనఇ మార్చురీ గదిలో భద్రపరిచారు. శుక్రవారం అమెరికా లోనున్న నితిన్ స్వగ్రామానికి చేరుకున్న అనంతరం అంత్యక్రియలు జరుగనున్నాయి.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

**కడెం, ప్రభాతవార్త :**



మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో పోలింగ్ బూత్ నంబర్ 180 ఇంటింటికి వెళ్లి ప్రధాని నరేంద్రమోడీ 9 ఏళ్ల సుపరిపాలనలో చేపట్టిన సంస్కరణలను వివరించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో అనేక వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, దేశానికి అతిపెద్ద సమస్య అయిన తీవ్రవాదాన్ని తుదముట్టించి శాంతిని నెలకొల్పారని, ఎన్నో ఏండ్ల హిందువుల కల అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేపట్టడం, జమ్మూ కాశ్మీర్‌లో 370 చట్టాన్ని తొలగించి వారికి విముక్తి కల్పించారని, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, నూతన విద్యాలయాలు, ప్రజల ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, నూతన రహదారులు, సాంస్కృతిక వారసత్వం, ఉచిత రేషన్, ఉచిత వ్యాక్సిన్, పక్కా ఇళ్ల నిర్మాణం, డిజిటల్ లావాదేవీలు లాంటి అనేక సంస్కరణలు చేపట్టి ప్రపంచంలోనే భారత్‌ను అగ్రగామిగా నిలిపారని వివరిస్తూ అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రధాని నరేంద్రమోడీకి మద్దతు తెలిపేందుకు 9090902024 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడెం మండల అధ్యక్షులు ధర్మాజి కిష్టయ్య, మాసాయిపేట్ బూత్ అధ్యక్షులు వేల్పుల ప్రేమ్‌కుమార్, బూత్ సభ్యులు బుర్ర పోషగౌడ్, బుర్ర గంగాధర్, పీలి శేఖర్, సురేష్, రమణ, అశోక్, గ్రామ బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**





నిర్మల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతోనే అని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి వల్ల 2 కోట్ల రూపాయల నిధులతో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి డాక్టర్ లేన్ గాజులపేట్ చౌరస్తా వరకు చేపట్టిన ఫుట్‌పాత్ నిర్మాణ పనుల్లో భాగంగా గురువారం డాక్టర్‌లేన్ ప్రాంతంలో పర్యటించడం జరిగిందని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, పరిశీలించడం జరుగుతుందన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఫుట్‌పాత్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాక ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో మంత్రి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట ఏఈ హరిభూవన్, సంబంధిత కాంట్రాక్టర్, సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిర్మల్ వార్త



# బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



ఖానాపూర్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. ఈ మేరకు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కడెం మండల జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంద రాకేష్, రంగు రవి, నాయకులు అఖిల్, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీనగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సున్నం బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా చింతల రవి, కోశాధికారిగా మాలెపు విష్ణు, సలహా సభ్యులుగా సనుగుల దేవిదాస్, ఇనగుర్తి రమేష్, సుముఖం రత్నంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బ్రహ్మయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తానన్నారు.

# రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మెన్ సాయిచంద్ మౌర్యకి నివాళులు

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా సారగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మెన్ సాయి చంద్ మౌర్య బుధవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందడంతో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన మృతికి సంతాపం తెలిపారు. తెలంగాణ సమాజానికి, యావత్ బహుజన జాతికి, కళా రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్‌తోపాటు అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దర్శనం శ్రావణ్, ఉపాధ్యక్షుడు ముత్యం, నాయకులు సుచిత్ కళ్యాణ్, దిలీప్, నాగపూర్ ఉపసర్పంచ్ శంకర్, ప్రభాస్, కొండ రమేష్, సాయి చరణ్, అక్షయ్, సాయన్న, తర్ర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్క్రాప్‌తో నూతనంగా యంత్రాలను తయారు చేయడం హర్షణీయం

**-శ్రీరాంపూర్ ఏరియా జియం బ.సంజీవ రెడ్డి**
**-ఆధునీకరించిన ఏరియా వర్క్‌షాప్ కార్యాలయాన్ని ప్రారంభించిన జియం**

నస్పూర్, ప్రభాతవార్త



ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు స్క్రాప్‌తో సంస్థకు ఉపయోగపడే నూతనంగా యంత్రాలను తయారు చేయడం హర్షణీయమని అన్నారు. సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో ఆధునీకరించిన ఏరియా వర్క్‌షాప్ కార్యాలయాన్ని గురువారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం కాలా నుగుణంగా కార్యాలయాలను ఆధునీకరి స్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, మొక్కలు నాటలని, ఉద్యోగులు కార్యాలయ పరిసరాలను ధరించాలని సూచించారు. నూతన



ఫ్యాస్ యంత్రాన్ని తయారు చేసిన ఏరియా వర్క్‌షాప్ అధికారులను జనరల్ మేనేజర్ అభినందించారు. విండ్ మిల్ యంత్రాన్ని తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ జి.రమేష్ బాబు, డిజియం(వర్క్ షాప్) బి.చంద్రశేఖర్ రెడ్డి, డిజియం(సివిల్) శివ రావు, ఫిట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కన్నెపల్లి పోలీస్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కన్నెపల్లి మండల కేంద్రంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా తాండూర్ సిఐ శ్రీనివాస్, కన్నెపల్లి మండల ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా యాభైకి పైగా మొక్కలను నాటడం జరిగింది. ఈ హరితహా కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ఆ ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ప్రకృతి కన్నెర్ర జేస్తే మన మనుగడకు కష్టం, ప్రకృతిని పూజిస్తే వానదేవుడు కరుణిస్తాడు అందుకే అందరూ తప్పకుండా మొక్కలను నాటి ప్రకృతిని కాపాడుకోవాలని ప్రతి మొక్క బతకాలి పచ్చదనం పెరగాలని మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ పై కూడా శ్రద్ధ పెట్టాలని వృక్షో రక్షతి రక్షిత: అనగా చెట్టును మనం కాపాడితే ఆ చెట్టు మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. తదనంతరం మండల జెడ్పీటిసి కాటరపు సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హరితహారం పథకం ఒక విప్లవాత్మకమైన మార్పునకు కారణమని రాష్ట్రం పచ్చల హారంలా మారాలనే ఉద్దేశ్యంతోనే ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం హరితహారం కార్యక్రమం నిర్వహిస్తుందని దశాబ్దాల కాలాలుగా నిర్లక్ష్యానికి గురైన తెలంగాణకు, బంగారు తెలంగాణగా మార్చుకునేందుకు ప్రభుత్వం నడుం కట్టిందని, సంక్షేమం అభివృద్ధి పథకాలకు తోడుగా రాష్ట్రాన్ని అత్యంత నివాసయోగ్యమైన పచ్చని ప్రాంతంగా ఈ హరితహర పథకం మారుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి ఎంపిడివో రాధకృష్ణ, ఏపివో శ్రీనివాస్, కన్నెపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పుల్లురి సురేఖ రాజయ్య, పోలీస్ సేష్టన్ సిబ్బంది లక్ష్మణ్, మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళాకారుడు సాయిచంద్‌కు ఘన నివాళులు

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ గాయకుడు, కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి, క్రొవత్తులు వెలిగించి అకాడమీ సభ్యులు నివాళులర్పించారు. డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ ప్రముఖ కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్, సాయిచంద్ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం బాధాకరం. తన ఆట పాటలు, మాటల తూటాలతో తెలంగాణ ఉద్యమానికి ఊపు తెచ్చిన గొప్ప కళాకారుడు సాయిచంద్, ఉద్యమంలో తనపాటలతో ప్రజల్లో చైతన్యం తెచ్చిన సాయించంద్‌కి ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇచ్చారు. గొప్ప కళాకారుని కోల్పోవడం కళారంగానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సలహాదారు గుడికందుల రమేష్, ఉపాధ్యక్షులు ఆకారం శిరీష్, మూడరపు శేఖర్, అసిస్టెంట్ మాస్టర్ దుర్గప్రసాద్, కార్యదర్శులు ఇప్ప వెంకటేష్, బొంకురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన మంథని గోదావరి తీరం

మంథని - ప్రభాతవార్త

తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం మంథని పట్టణ శివారులోని గోదావరినదీ తీరం భక్తులతో కిటకిటలాడింది. తొలిఏకాదశి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మంథని గోదావరినదిలో పవిత్ర స్నానాలు ఆచరించటానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా గోదావరితీరం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం తీరంలో ఉన్న శ్రీ గౌతమేశ్వర దేవాలయంలో పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్‌డిపో నుండి గోదావరినది వరకు భక్తుల రద్దీ విపరీతంగా పెరగటంతో పోలీసులు వారిని కంట్రోల్ చేశారు. అదేవిధంగా ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను చూశారు. అదేవిధంగా గోదావరి తీరంలోని భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దేవాలయం చేర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్‌తో కలసి పర్యవేక్షణ చేశారు. భక్తులు



ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తుతే వారికి ప్రథమ చికిత్స అందించటానికి స్థానిక రెనే ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిదంగా జడ్పీ చైర్మన్ పుట్ట మదు గోదావరితీరంలో భక్తులు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకునేలా చూడాలని సూచించారు.

మంచిర్యాల వార్త

## తాండూర్ అభినవ ఆధ్వర్యంలో గజ్జ పూజ కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తాండూర్ అభినవ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులో భాగంగా గత రెండు నెలలుగా తాండూర్ మండల కేంద్రంలో శాస్త్రీయ నృత్యాల శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులకు గురువారం చివరి రోజు సందర్భంగా శ్రీ వాసవి కన్యనా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రధాన అర్చకులు దాగం వినాయకరావు, నృత్యాచార్యులు భిట్ల వెంకటస్వామిలు గజ్జ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రీయ నృత్యాల ఇంచార్జి మైలారపు అక్షయ, ఆలయం అధ్యక్షులు బోనగిరి చంద్రశేఖర్, కార్యదర్శి కేశెట్టి సంతోష్ కుమార్, సభ్యులు గందె రాజన్న, గందె సత్యనారాయణ, అభినవ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు రాజ్ కిరణ్, ప్రవీణ్, ఆకాష్, సాయి కృష్ణ, మధుసూదన్, విజయ్,హరిత, కవిత, వాణి, హేమలత, కరుణ, సౌందర్య, వరలక్ష్మీ, హర్షిత, లావణ్య, రాజ్యలక్ష్మీ, విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నిర్మల్ మున్నూరుకాపు మిత్రమండలి సభ్యులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నూతనంగా ఎన్నుకున్న నిర్మల్ మున్నూరుకాపు మిత్రమండలి అధ్యక్షులు పుప్పాల రమేష్, ప్రధాన కార్యదర్శి కొబ్బాయి శంకర్, ఉపాధ్యక్షులు గండ్రత్ రమేష్, సముందర్ పల్లి రాజు, కోశాధికారి ఐటి రమేష్, సహ కార్యదర్శులు కూన చందు, చక్రపాణి, సహ కోశాధికారి ఆదుముల్ల నరేంధర్, ఇతర కార్యవర్గ సభ్యులు గురువారం రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని నిర్మల్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మేన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మేన్ ఎర్రవోతు రాజేంధర్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మేన్ ధర్మాజి రాజేంధర్, తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుడు సాయిచంద్‌కు ఘన నివాళ్ళు

ఇనుగుర్తి, జూన్ 29, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారడు,గాయకుడు సాయిచంద్ ఆకస్మాత్‌గా గుండెపోటుతో మరణించడంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటం వద్ద ఘన నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి, పార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,

# కాగజ్‌నగర్‌లో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ పట్టణంతో పాటు మండలంలో ముస్లీంలు గురువారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాల్లో కొత్త బట్టలు ధరించి ఆయా ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా వద్ద సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముస్లీంలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కోనేరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ ఈద్గా వద్ద ముస్లీంలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియూసి జిల్లా కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, కుమ్రం భీం జిల్లా జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ , సిర్పూర్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావులకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వేరు వేరుగా వినతిపత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ జూలై 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసి పిలుపు మేరకు కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 19 వేలు జీతం ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన పంచాయతీ కార్మికునికి రూ. 10లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని పలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు దివాకర్, జిల్లా కార్యదర్శి భోగె ఉపేందర్, సీఐటియూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, ఏఐటియూసి జార్ద్ ఉపాధ్యాక్షులు శంకర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దుర్గం వెంకటేష్, నాయకులు తిరుపతి, నగేష్, సుధాకర్‌తో పాటు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# జైనూర్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

జైనూర్ ,ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు మండలంలోని గౌరీ, జంగాం, పోలాస, పట్నాపూర్, గూడమామడ, తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు గురువారం బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ముస్లీం సోదరులు ఈద్గాల వద్ద వెళ్లి ప్రత్యేక సమాజులు చదివి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయాన్నే ముస్లీం సోదరులు ఈద్గాల వద్ద వెళ్లి ప్రత్యేక నమాజులు చదివి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జైనూర్‌లో జరిగిన వేడుకల్లో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు నాయకులు పాల్గొని ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్‌లాలా ఇంట్లో ఇచ్చిన తేనేటి విందు కార్యక్రమంలో చైర్మన్ నాయకులు పాల్గొన్నారు. వేడుకల్లో జైనూర్ సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు అబ్బు తాలిబ్, మండల కోఆప్షన్ సభ్యులు అఫ్రోజ్ ఖాన్, నాయకులు మెస్రం అంబాజిరావు, కనక గంగారాం, అక్తర్ సెట్, అజ్జులాల, గేడం లక్ష్మణ్, సయ్యద్ అసద్, అలీ షేక్ అబ్బు, వివిధ పార్టీల నాయకులు, కాంట్రాక్టర్లు, మైనార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ (ఈద్ ఉల్ అద) వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతోపాటు రొంపికుంట, గుండారం గ్రామాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు ఆయా మజీదుల్లో చేశారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి, మజీద్‌కు చేరుకొనిమత గురువు వివరించి బక్రీద్ పండుగ విశిష్టతను శ్రద్ధగా విన్నారు. అలాగే కొందరు జంతువులు కుర్బాని ఇచ్చి పేదవారికి దగ్గర బంధువులకు పంపిణీ చేశారు. తమ తమ ఇండ్లల్లో తీపి వంటకాలు చేసి ఆప్తులకు మిత్రులకు పంపిణీ చేశారు. నమాజ్ అనంతరం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, రఫీ, అహ్మద్ ఖాన్, ఇంతియాజ్, షౌకత్ ఖాన్, ఖాలీక్, మథిన్ ఖాన్, ఇజాజ్ ఖానన్, షాకీర్, దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కుల మతాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండలంలోని ఆలయాన్ని గురువారం భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని ఆదివరహ స్వామి ఆలయంను జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే మంథని సిఐ సతీష్ దంపతులు స్వామివారిని దర్శించుకొని టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి తీర్థ ప్రసాదం స్వీకరించారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# ఘనంగా బక్రీద్ వేడుకలు

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :





బక్రీద్ వేడుకలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. మొహమ్మద్ ప్రవక్త చూపించిన సన్మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని ఇమామ్‌లు సూచించారు. అనంతరం ఆసిఫాబాద్ ఎంపీపీ మల్లికార్జున్ ఉద్గా వద్ద ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, అబ్దుల్ రహమాన్, అహ్మద్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూలై 1న శనిత్రయోదశి ప్రత్యేక పూజలు

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణం పోచమ్మ బస్తిలో గల శనిమందిరంలో జూలై 1(శనివారం) శని త్రయోదశి సందర్భ:గా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పండితులు నందికిశోర్ జోషి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధిక సంఖ్యలో విచ్చేసి శని భగవానుని అర్చనలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఘనంగా తోలి ఏకాదశి

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :

ఆషాడమాస ఏకాదశి తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. సిర్పూర్ (టి) మండలంలో ఘనంగా తొలి ఏకాదశి పండుగను పురస్కర్కించుకొని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల్లో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోనవెల్లి వెంకటేశ్వర ఆలయంలో ఏకాదశి పండుగ సందర్భంగా ఎక్కామా కార్యక్రమాన్ని భక్తులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం ఎక్కామా ప్రారంభించి భక్తులు భజన కార్యక్రమం నిర్వహిస్తూ శుక్రవారం ఉదయం వరకు భజన నిర్వహిస్తారని ఆలయ కమిటి వారు తెలిపారు.

## జైనూర్ నూతన ఎంపీడివోగా మహేందర్

జైనూర్ ,ప్రభాతవార్త :

జైనూర్ మండల నూతన ఎంపీడీఓగా మహేందర్‌ను నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన చింతలమానేపల్లి ఎంపీడీఓ పనిచేసి జైనూర్‌కు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన ప్రభుదయ ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను పురస్కరించుకుని తమ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వీణవంకలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ ఈద్గాల వద్ద ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భీం ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌కు జెడ్ కేటగిరి భద్రత కల్పించాలి

**-అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని దేవ్‌బంద్ గ్రామంలో భీం ఆర్మీ జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్‌పై పట్టపగలు తుపాకులతో కాల్పులు జరిపి హత్యకు కుట్ర పన్నిన దండుగులను వెంటనే గుర్తించి ఉరి శిక్ష వేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహార్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు పరత్వాగ్ దత్తులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలపై మతోన్మాదులు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాఘ్మారే కాంరాజ్, భీం ఆర్మీ మండల అధ్యక్షులు సూర్యవంశీ ఉత్తం, వంచిత్ బహుజన అఘాడి మండల అధ్యక్షులు సోన్ కాంబ్లే బాబాసాహెబ్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు కాంబ్లే బాలాజీ, నాయకులు జితేందర్, దత్త, విక్రమ్, రాజేందర్, అతిష్, సూరజ్, కిరణ్, అజయ్ పాల్గొన్నారు.

# రాష్ట్రం ఏర్పాటులో సాయిచంద్ కృషి మరువలేనిది

**-భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు పరత్వాగ్ దత్తు**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ పోరాట యోధులు, ప్రముఖ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ అతిపిన్న వయస్సులో గుండెపోటుతో మృతి చెందం యావత్ తెలంగాణ జాతికి దు:ఖాన్ని కలిగించిందని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు పరత్వాగ్ దత్తు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సాయిచంద్ పాట ఆంధ్ర పాలకుల గుండెల్లో గుబులు పట్టించిందన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాగ్మారే కాంరాజ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, వంచిత బహుజన అఘాడి మండల అధ్యక్షుడు సోన్



కాంబ్లే, బాబాసాహెబ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు పెందూర్ ఆంకుష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమోరే నాగోరావ్, దళిత సంఘం నాయకులు జితేందర్, దత్త, విక్రమ్, అతిష్, రాష్ట్ర పాల్, కిరణ్ పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొట్టి ఇద్దరు యువకులు మృతి

కడెం, ప్రభాతవార్త :



బక్రీద్ పండుగ పూట విషాదం చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సమీ(18), మొహమ్మద్ జియన్(18) అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై కడెం మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని నిర్మల్ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో సయ్యద్ సమీ, మృతిచెందగా చికిత్స పొందుతూ మహమ్మద్ జియాన్ మృతిచెందారు. యువకులు ఇద్దరు కడెం మండల కేంద్రానికి చెందినవారు. మృతుల్లో సయ్యద్ సమీ ఒకరు షఫీ కానిస్టేబుల్ కొడుకు పండుగ రోజు ఇద్దరు యువకులు మృతిచెందడంతో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఎల్‌ఓసి అందించిన కాంగ్రెస్ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కాంపల్లి రూపక మంజూరైన ఎల్‌ఓసిని గురువారం గ్రామ సర్పంచ్ మంగ దామోదర్‌రెడ్డి అందించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆసుపత్రిలో వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 1,50,000 ఎల్‌ఓసిని అందించారు. ఈ సందర్భంగా బాధితురాలు ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కావటి భూమయ్య, తోకల మల్లేశ్, వార్డు సభ్యులు కావటి సందీప్, పోయిల శేఖర్, జంగిలి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో మైనార్టీ సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను గురువారం రోజు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భగా కడెం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మైనార్టీ మత పెద్దలు మైనార్టీలకు ప్రవచనాలను బోధించారు. అనంతరం మైనార్టీ సోదరులు ఒకరినొకరు అలై బలై తీసుకుంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనార్టీ పెద్దలు , ముస్లింలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం రోజు బక్రీద్ పండుగ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్ ముస్లిం సోదరులకు కలుసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు ఉత్సా హంగా జరుపు కున్నార న్నారు. బక్రీద్ పండుగ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయనవెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## త్యాగానికి ప్రతీక బక్రీద్

నేరడిగొండ, ప్రభాతవార్త:

నేరడిగొండ మండల కేంద్రంలోని బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక అని, త్యాగం, సహనం బక్రీద్ ఇచ్చే సందేశాలని లీడ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని ఈద్గా వద్ద బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు.

## గురుపూర్ణిమి వేడుకలను విజయవంతం చేయండి

**-పీపీసీఎస్ చైర్మన్ గ్రామపటేల్ దోంగ్రే మారుతి**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మహారాష్ట్ర రాష్ట్రంలోని మాతంగ్ రుషి ఆశ్రమం కాసోలా (పుసద్) జిల్లా యావత్‌మాల్‌లో జులై 3న మాతంగ్ రుషి సద్గురు గజానంద్ మావులి ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పీపీసీఎస్ చైర్మన్ గ్రామపటేల్ దోంగ్రే మారుతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గురుపూర్ణిమి దినోత్సవ వేడుకలకు సంబంధించిన గోడపత్రులను భక్తులతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతతత లభిస్తుందన్నారు. మాతంగ్ రుషి సద్గురు గజానంద్ మావులి ఆధ్వర్యంలో తలపెట్టిన గురుపూర్ణిమి వేడుకలకు రాష్ట్ర, జిల్లా, మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాతంగ్ రుషి భక్తులు లింగంపల్లి గంగన్న, ఆరికిల్ల అశోక్, కొడేకర్ దత్తు మహారాజ్, సునీల్, మోతే రాజన్న పాల్గొన్నారు.

## ఖానాపూర్ పట్టణంలో ఇంటింటికి భుక్యా జానుబాయి రమేష్

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్‌లోని బూత్ నంబర్ 230 అధ్యక్షుడు గర్మా శేఖర్ ఆధ్వర్యంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, పెంబి జడ్పీటీసి ఖానాపూర్ నియోజకవర్గం లోకల్ నాయకురాలు భుక్యా జానుబాయి రమేష్ ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ కేంద్రంలో చేపడుతున్నటువంటి సుపరిపాలన సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. అలాగే రాబోయే రోజులలో కుటుంబ పాలన అంతం చేసి మన పాలనని వచ్చే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. వారితో పాటు మండల ప్రధానకార్యదర్శి సుధాకర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కార్యదర్శి భూమేష్, సురేష్, వంశీ, రాకేష్, ప్రవీణ్, సాయి, విష్ణు, రాజేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పరీక్షకోసం ప్రత్యేక బస్సులు

మంథని - ప్రభాతవార్త

జులై 1 శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం మంథని ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను నడిపించనున్నట్లు డిఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ పరీక్ష రాసే అభ్యర్థుల కోసం మంథనిలోని 3 పరీక్షకేంద్రాలతో పాటు పెద్దపల్లిలోని 14 పరీక్షకేంద్రాలకు, సెంటనరికాలనీలోని జెఎన్‌టియు పరీక్ష కేంద్రానికి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా కరీంనగర్‌నుండి పెద్దపల్లి నుండి సెంటనరికాలనీ, మంథని వరకు ప్రత్యేక బస్సులు నడిపించటం జరుగుతుందని పరీక్ష అయిన తరువాత తిరిగి వారిని యధాస్థానాలకు చేర్చేవిధంగా బస్సులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ అజాద్ పై కాల్పులను ఖండిస్తున్నాం..

## -రాజన్న సిరిసిల్ల జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త

భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ అజాద్ పై సంఘ విద్రోహశక్తులు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనుల ఐక్యత కోసం, వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న చంద్రశేఖర్ ఆజాద్ పై ఇలాంటి ఘాతుకాలకు పాల్పడడం సరికాదన్నారు. న్యాయవాదిగా పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తూనే, బడుగు, బలహీన వర్గాల పిల్లల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, ఉచితంగా విద్యను అందిస్తున్నాడని అన్నారు. అలాంటి వ్యక్తి పై కొందరు వ్యక్తులు సహరన్‌నగర్ కాల్పులు జరపడం సిగ్గుమాలిన చర్య అన్నారు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. వెంటనే కాల్పులు జరిపిన వ్యక్తులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంతయ్య, జాషువ, అరుణ్, విజయ్,శేఖర్, ప్రదీప్,రాజు, మహేశ్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.



# రామగిరి లో ఘనంగా బక్రీద్ పండగ

## -మసీదుల్లో ముస్లింల ప్రార్థనలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్ పండగను ఎంతో వైభవంగా ఘనంగా జరుపుకున్నారు.బక్రీద్ పండగ సందర్భంగా మసీదులను పెయింటింగ్స్,లైటింగ్స్ తో ముస్తాబు చేశారు.సెంటినరీ కాలని సాలెహనగర్ లోని ఈద్గా లో ముస్లీం మత పెద్దల సమక్షంలో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ముస్లీం మత పెద్దలు మాట్లాడుతూ ముస్లీం సోదరుల త్యాగనిరతిని,ధర్మ నిబద్ధతను,దైవ భక్తిని చాటే పండగా బక్రీద్ అని అన్నారు.మనకు కలిగిన దానిని సాటివారితో కలిసి పంచుకోవాలని చెప్పే గొప్ప మానవతా వాదాన్ని చాటే బక్రీద్ పండగను భక్తి ప్రపత్తులతో జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.మండలంలోని ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్,మసీద్ కమిటీ అధ్యక్షులు చాంద్ పాషా,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి.జాఫర్,ముజాహిద్ బాబా,ఎండి సలీం,ముజీబ్, ఎండి.అలీం పాషా,ఆరిఫ్ పాషా,అబ్రార్,షఫి పాల్గొన్నారు.

# ఘనంగా ఏకదశి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో ఘనంగా ఏకదశి సందర్భంగా పాండురంగా అలయం,పలు అలయలో భక్తుల రద్దీతో కిటకిటలాడయి.అలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండురంగా అలయంలో మాజి కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో బక్రీద్ వేడుకలు ముస్లి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం బక్రీద్ సందర్భంగా ముస్లీం సోదరులు ఈదగ్గ ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మసీదల వద్దకు వెళ్లి ప్రత్యేక పార్థనలు చేశారు. ముసీం సోదరులు కుర్బని జరుపుకున్నారు.ముస్లీం సోదరులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

## - ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం వేములవాడలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈదుల్ జుహా ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. తెల్లవారుజామున పవిత్ర స్నానాలు ఆచరించిన ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఉదయం ఏడు గంటలకు ఈద్గాకు వెళ్లారు. 8 గంటలకు బక్రీద్ పర్వదిన ప్రత్యేక నమాజ్‌ను ఇమాం నాజీమ్ రజా చదివి వినిపించారు. ఖుద్బా పఠనం నిర్వహించి దువా కార్యక్రమాన్ని కొనసాగించారు. బక్రీదు పండుగ పర్వదినంలో ప్రత్యేకమైన ఖుర్బానీ విధివిధానాల గురించి ఇమామ్ బోధించారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతి వాతావరణం నెలకొనాలని, భారతదేశంలో సోదర భావం కొనసాగాలని దువా చేశారు. మానవ జాతి ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. బక్రీదు వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం కమిటీ పట్టణ అధ్యక్షుడు అక్రమ్ పాషా మాట్లాడుతూ బక్రీదు వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన శాసన సభ్యులు రమేష్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేష్, డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, సెస్ సిబ్బందికి, పురపాలక సభ్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, టీయూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషాతో పాటు మత పెద్దలు, విలేకరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఈదుల్ జుహా బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బక్రీద్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకుని మైనార్టీ సహోదరులు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రార్ధనల అనంతరం ఒక్కరినొక్కరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అజ్మతుల్లా హుస్సేనీలతో పాటు పలువురు మైనార్టీ సహోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి, తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని పలు గ్రామాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని పలు గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుని ఆలయాలలో పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు చేశారు.

# చందుర్తి మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ముసిలం సోదరులు ఉదయాన్నే మసీదుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు(నమాజ్) చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ ముగిసిన తర్వాత బక్రీదు పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ముస్లిం పెద్దలు తెలిపారు. ఆ అల్లా దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్, సలీం, అజీమ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన గల్ఫ్ మృత దేహం..

## -ధర్మారంలో విషాదం

కోనరావుపేట,ప్రభాతవార్త



ఉపాధి నిమిత్తం వెళ్లిన వలస జీవి గుండెపోటుతో గల్ఫ్‌లో మృతి చెందగా, గురువారం స్వగ్రామానికి మృతదేహానికి తీసుకవచ్చారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మైలారం నర్సయ్య(41)అనే వ్యక్తి ఈ నెల 26న బెహ్రాయిన్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. నర్సయ్య గత కొన్నేళ్లగా వలస వెళ్లి, తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో స్వగ్రామానికి వచ్చి ఈ నెల 5న తిరిగి బెహ్రాయిన్ వెళ్లిలో డ్యూటీలో చేరాడు. ఎప్పటిలాగా డ్యూటికి వెళ్లిన నర్సయ్యకు గుండెపోటుతో అక్కడే మృతి చెందాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులకు స్నేహితులు సమాచారం అందించారు. దీంతో నర్సయ్య మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకవచ్చేందుకు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకవెళ్లి, విదేశాంగశాఖ అధికారులతో అక్కడి ఎంబసీతో మాట్లాడారు. త్వరగా నర్సయ్య మృత దేహం ఇంటికి తీసుకరావడంలో కేటీఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు కృషి చేయగా, ఎయిర్ పోర్టు నుంచి ఇంటికి మృత దేహం తీసుకరావడానికి ప్రభుత్వం తరుపున అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. మృతదేహం ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు శవపేటిక మీద పడి రోధిస్తున్న తీరును పలువురిని కంట తడి పెట్టించింది. మృతునికి భార్య,కూతురు, కొడుకులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ గున్నాల అరుణ కోరారు.

# సాయి చందుకు కొవ్వొత్తులతో నివాళి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం లోని కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమ కారుడు, ప్రజా గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ మరణించిన సంద ర్భంగా వారికి కొవ్వొత్తులతో ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమంలో తన ఆట, పాటలతో ప్రజలను చైతన్యవంతులను చేసిన కళాకారుడు అని అన్నారు.

# ముదిరాజ్‌లకు అండగా నిలిచిన జోగురామన్నకు పాలాభిషేకం

### - కౌశిక్‌రెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ముదిరాజ్‌లను కించపరుస్తూ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన ఉచిత వ్యాఖ్యలను మొట్టమొదటి సారిగా అధికార పార్టీలో ఉండికూడా ఖండించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నకు ముదిరాజ్‌లు కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం రోజు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బొజ్జ నారాయణ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు సలేంధర్ శివయ్య ముదిరాజ్ తదితరులు మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి వ్యవహారాన్ని మొట్టమొదటి సారిగా ఖండించిన ఎమ్మెల్యే జోగురామన్న రాష్ట్రం లోని బీసీలందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. వ్యక్తులపై కోపాన్ని వ్యవస్థపై చూపకుండా పాడి కౌశిక్‌రెడ్డికి హితవు పలకడం పట్ల ముదిరాజ్‌లు జోగురామన్నకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, బహిరంగంగా ప్రకటించి ముదిరాజ్‌లకు అండగా నిలవడం ఎంతో గొప్పవిషయమన్నారు. పాడి కౌశిక్‌రెడ్డి కుక్కతోక వంకర అన్నట్లుగా తాను మాట్లాడకుండా ఫేక్ మార్ఫింగ్ వీడియో అంటూ మీడియా ముందర పెట్టి నేను క్షమాపణలు చెప్తున్నానని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అంతేకాకుండా ఈటల రాజేంధర్‌నఉ రాజకీయంగా ఎదుర్కొనలేక 20 కోట్ల సుఫారీ ఇచ్చి హత్య చేసేందుకు కౌశిక్‌రెడ్డి కుట్రపన్నడం మూర్ఖత్వమని, దీనిని ప్రజాస్వామ్య వాదులందరూర ఖండించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జనారాయణ, జిల్లా అధ్యక్షులు సలేంధర్ శివయ్య, ముదిరాజ్‌లు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అధిక సామాజిక వర్గంగా ఉన్న ముదిరాజ్‌లను రాజకీయంగా ఎదుర్కొనలేక భౌతిక దాడులతో హతమార్చడానికి ప్రయత్నాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈటెల రాజేంధర్‌పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ముదిరాజ్ సామాజిక వర్గ ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మెన లక్ష్మన్న, పట్టణ అధ్యక్షులు రొక్కడి గంగన్న, కొండ వెంకటి, యూత్ అధ్యక్ష కార్య దర్శులు బుట్టి శివకుమార్, దొంతుల ప్రవీన్, దారవేణి రాము, బొజ్జ సంతోష్, బాసెన్ అశోక్, మాడవేని మోహన్, పులి నగేష్, కాందస్ శ్రీకాంత్, మామిళ్ల గంగాధర్, మందుల దాస్, మాజీ సర్పంచ్ అయినవేని రాజు, దార్ల రమేష్, హన్మాండ్లు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4 పరీక్ష వ్రాసేవారికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



జూలై 1వ తేదిన జరుగనున్న గ్రూప్4 పరీక్ష వ్రాసే అభ్యర్థుల కొరకు ఆయా మండలాల నుంచి పరీక్ష కేంద్రాల వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు నిర్మల్ డిపో మేనేజర్ ఎన్.సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భైంసా, ఖానాపూర్‌కు కూడా బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. గ్రూప్4 పరీక్ష వ్రాసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నేడు డయల్ యువర్ డిఎం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ డిపో పరిధిలోని గ్రామాలు, పట్టణ ప్రాంత ప్రయాణీకులు ఆర్టీసీ బస్సుల సమయాలు గాని, నూతన రూట్ల గురించి గాని, సలహాలు, సూచనలు నేరుగా డిపో మేనేజర్ ఎన్.సాయన్నతో మాట్లాడే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు 9959226003 నంబర్‌కు ఫోన్‌చేసి వివరించండి అని డిపో మేనేజర్ సాయన్న తెలిపారు.

# సరదాలకు నిలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల

### -ఎటు చూసినా సిగరెట్ డబ్బాలు, బీఆర్ సీసాలే

*బోథ్, ప్రభాతవార్త:*

ఒకప్పుడు బోథ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువులకు నిలయంగా మండలంలోనే ఏకైక కాలేజీగా నిలిచింది. అందులో విద్యను అభ్యసించిన పూర్వ



విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలిచి ఇటు కాలేజీకి, ఉపాధ్యాయులకు మండలానికి గుర్తింపు తెచ్చిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను అభ్యసిస్తూ గురువులను గౌరవిస్తూ ఉండేవారు. దీంతో పాటు ఇటు విద్యార్థులకు యువత క్రీడలు ఆడేందుకు క్రీడా నిలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఒక్కటే ఉండేది. ఆయా పాఠశాలల మండల స్థాయి క్రీడా పోటీలను ఈ మైదానంలోని నిర్వహించే వారు. యువకుల నుంచి వయస్సు పై బడిన వారు సైతం వాకింగ్ రన్నింగ్, వ్యాయామ లాంటివి చేసుకునేవారు. సాయంత్రం వేళల్లో విశ్రాంతి తీసుకో వడానికి కూడా మైదానానికి వచ్చేవారు. కాలం మారుతున్న కొద్ది జూనియర్ కళాశాల మారుతూ కొత్త భవనాల్లోకి వెళ్లిపోవడం జరిగింది. దీంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో 18 సంవత్సరాలు నిండని విద్యార్థుల నుంచి యువత వరకు సాయంత్రం వేళల్లో శిథిలావస్థకు చేరుకున్న పూర్వపు కళాశాలలో మద్యం సేవిస్తూ సిగరెట్లు కాల్చుతూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. మైదానంలో ఎటు చూసిన సిగరేట్ డబ్బాలు, ప్లాస్టిక్ గ్లాసులు మందు సీసాలు దర్శన మిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో పోలీసు బృందాలు తనిఖీలు చేసిన దొరికిన వారికి



వార్నింగ్ ఇచ్చిన ట్రైమింగ్ మార్చు కుంటున్నారే తప్ప వారి అలవాట్లు మాను కోవట్లేదు. కాలేజీని బార్ రెస్టారెంట్లుగా మార్చు కుంటూ యువత చెడు అలవాట్లకు అలవాటు పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా కనిపెంచిన తల్లిదండ్రులను మోసగిస్తూ చెడు వ్యసనాలకు అద్దం పడుతున్నారు. ఈవిషయమై పోలీసు అధికారులు రాత్రి వేళలో వచ్చే వారిపై దృష్టి సారించినట్లతే చెడు వ్యసనాల బారిన పడే వారిని కొంత వరకైనా తప్పించిన వారైతారు.

# జోగు ఆశన్న స్మారకార్థం అన్నదానం చేసిన ఎమ్మెల్యే

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



రిమ్స్‌లో వైద్య చికిత్సల నిమిత్తం వచ్చే రోగుల సహాయకులకు భోజన వసతిని కల్పించి వారికి అండగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో గల సత్యసాయి నిత్యాన్నదాన ట్రస్ట్ ద్వారా చేపట్టే అన్నదాన కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే తండ్రి జోగు ఆశన్న జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. ముందుగా సత్యసాయి చిత్రపటం వద్ద ప్రత్యేక హారతులు అందజేసిన అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా రోగుల సహాయకులకు వడ్డించారు. ఈకార్యక్రమంలో బండారి సతీష్, రాజు పాల్గొన్నారు.

# సాయిచంద్‌కు ఘన నివాళులు

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచందుకు ఘనంగా నివాళులర్పించారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక జడ్పి చైర్మన్ కోవలక్ష్మి నివాసంలో రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో సాయిచంద్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు సక్కు, కోనేరు కోనప్ప, జడ్పిటిసిలు అరిగెల నాగేశ్వర్‌రావు, కోవ అరుణ, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

### - బోనమెత్తిన ఎమ్మెల్యే జోగురామన్న

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



పట్టణంలోని ప్రసిద్ధ మారెమ్మ తల్లి ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా చేపట్టారు. స్థానిక శివాజీ చౌక్‌లోని మారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఘనంగా చేడపతూ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే గురువారం ఆలయ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా చేపట్టగా ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకల్లో భాగస్వామ్యులయ్యారు. కాలనీ మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆరాధించారు. ముందుగా డప్పు చప్పుల్ల నడుమ మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని మంగళ హారతులతో శోభయాత్రలో పాల్గొనగా పోతరాజు విన్యాసాలు విశేషంగా ఆకట్టుకన్నాయి. పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సైతం బోనాలు నెత్తిన పెట్టుకొని శోభయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్ర అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు చేవారు. నైవేద్యం సమర్పించి ప్రత్యేక హారతులతో అందజేసి వేడుకున్నారు. అనంతరం మహాన్నదానం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు బాదన్ గంగన్న, పట్టణ అధ్యక్షులు అజయ్, కౌన్సిలర్ ప్రకాష్, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలను పాటించారు. పట్టణంలోని ప్రముఖ ఆలయాల్లో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. ఈసందర్భంగా పట్టణంలోని స్థానిక మర్వాడి ధర్మశాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే జోగురామన్న దర్శించుకున్నారు. స్వామివారిని ప్రత్యేక హారతులతో కొలిచిన అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్ ప్రకాష్, బండారి దేవన్న పాల్గొన్నారు.